ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్/చిట్యాల, అక్టోబర్ 6 : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం సాయంత్రం భూపాలపల్లి పట్టణంలోని మంజూరునగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలకు చెందిన మొత్తం 48 మంది లబ్ధిదారులకు రూ.10,97,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిని తెలుసుకున్నారు. అలాగే, జిల్లా మహిళా కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఆయన సతీమణి పద్మతో కలిసి బతుకమ్మ ఆడారు. కాగా, చిట్యాల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టేకుమట్ల, మొగుళ్లపల్లి, చిట్యాల మండల పరిధిలోని 77 మంది లబ్ధిదారులకు రూ.26.7 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అందజేశారు. కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ పాల్గొన్నారు.

రెండో పీహెచ్‌సీని ఏర్పాటు చేయాలి

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 6 : మండలంలో ప్రజల అవసరాల నేపథ్యంలో రెండో పీహెచ్‌సీని ఏర్పాటు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి(తుడుందెబ్బ) జిల్లా ఉపాధ్యక్షుడు చింత సోమరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడారు. మండలకేంద్రంలోని దవాఖానలో బెడ్స్ సౌకర్యం పెంచలేదన్నారు. అలాగే, దవాఖానలో గైనకాలజిస్టు లేక డెలివరీలు సక్రమంగా జరుగడం లేదన్నారు. ఉన్న ఒక్క పీహెచ్‌సీ గ్రామాలకు 30కిలో మీటర్ల దూరంలో ఉండడంతో ఎవరికీ అందుబాటులో లేకుండా పోతోందన్నారు. మాత శిశు సంరక్షణ కేంద్రం ఐటీడీఏ నుంచి మొబైల్ టీమ్‌ను ఏర్పాటు చేసిన వారు రోజు వారీగా పని చేయడం లేదని ఆరోపించారు. అందరికీ అందుబాటులో ఉండేలా రెండో పీహెచ్‌సీని ఏర్పాటు చేయాలని, లేకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు అట్టం రాంబాబు, గొంది శివరాజు, బొగ్గం రంజిత్, శ్రీను పాల్గొన్నారు.

'వేతనాలు ఇచ్చాకే బిల్ట్‌పై నిర్ణయం తీసుకోవాలి'

మంగపేట అక్టోబర్ 6 :కమలాపురం బిల్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు, గ్రాడ్యూటీ చెల్లింపులు జరిపినాకే ఫ్యాక్టరీలో చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకోవాలని పలువురు సీనియర్ కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ఓ లేఖను విడుదల చేశారు. ఏళ్ల తరబడి రేయిబవళ్లు కమలాపురం బిల్ట్ కర్మాగారం అభ్యున్నతికై శ్రమించి ఫ్యాక్టరీని లాభాల బాటలో నడిపిన కార్మికులకు చివరకు వేతన సెటిల్‌మెంట్ సవ్యంగా జరుగక అనారోగ్యాలు, గుండెపోటులతో మృతి చెందుతున్నట్లు వాపోయారు. వీరి చావులకు యాజమాన్యం, కార్మిక జేఏసీ నాయకులే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. పెండింగ్ వేతనాల చెల్లింపుల విషయంలో బిల్ట్ పాత, కొత్త యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్య కాలంలోనే పలువురు సీనియర్ కార్మికులు అనారోగ్యాల బారిన పడి, వైద్యం చేయించుకునే స్తోమత లేక మృతి చెందిన విషయం గుర్తు చేశారు. కార్మిక జేఏసీ నాయకులు కార్మికుల పక్షాన నిలిచి పోరాడాలని కోరారు. బిల్ట్ కార్మికులు మొగిలి, మోజెస్, వెంకటరాజిరెడ్డి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ

కృష్ణ కాలనీ, అక్టోబర్ 6 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనాన్ని ఓ లారీ ఢీకొట్టడంతో రెప్పపాటు కాలం లో వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. భూపాలపల్లి ఎస్సై సుధాకర్ కథనం ప్రకారం.. జిల్లా కేంద్రంలోని థౌజెండ్ క్వార్టర్స్ కాలనీకి చెందిన ఈశాల శ్రీనివాస్ తన బైక్‌పై జిల్లా కేంద్రంలోని జయశంకర్ సెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో కాళేశ్వరం వైపు నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా పరకాల వైపు వెళ్తున్న లారీ అజాగ్రత్తగా అతి వేగంతో వచ్చి జయశంకర్ సెంటర్‌లో శ్రీనివాస్ బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో బైక్ పూర్తిగా లారీ ముందు టైర్ల కింద పడి పడిపోయింది. శ్రీనివాస్ పక్కకు పడడంతో గాయాలయ్యాయి. గమనించిన ప్రజలు వెంటనే చికిత్స నిమిత్తం శ్రీనివాస్‌ను దవాఖానకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

HOUSE FOR SALE
★ కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Smart Pointకి సమీపంలో నెలకు 25K Rents వచ్చే North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8639002604.
NTW-000

BUSINESS OFFER
★ Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మహదేవపూర్ : అమ్మవారికి పూజలు చేస్తున్న డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి దంపతులు

కృష్ణకాలనీ : రెడ్డి కాలనీలో దుర్గాదేవికి సామూహిక కుంకుమ పూజ నిర్వహిస్తున్న భక్తులు

దుర్గామాతకు కొనసాగుతున్న పూజలు

వివిధ అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

గణపురం/మహదేవపూర్/కృష్ణకాలనీ, అక్టోబర్ 6 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు పూజలు కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపురంలోని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత త్రిపుర సుందరి దేవీగా దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. యూత్ సభ్యులు పరకాల సన్నీగౌడ్, ఒల్లాల సిద్ధార్థ, పోతర్ల సాయికిరణ్, శ్రీపతి రుషికేష్, రెబ్బ శ్రీకాంత్, వడ్లకొండ రోహన్, తాళ్లపల్లి సాయిరాజ్, చాణిక్య, పాలకుర్తి వనిత్ పాల్గొన్నారు. అలాగే, చెల్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మండపాల్లో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో 108 రకాల నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు రేణుకుంట్ల సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు అయితు రమేశ్, ఉత్సవ కమిటీ నాయకులు అడ్డగూడి రాజేందర్, దుగ్గిశెట్టి పున్నం చందర్, పాత రవి, రేణుకుంట్ల ప్రవీణ్, రేణుకుంట్ల ప్రశాంత్, అల్లాడి దిలీప్, తోడుపునూరి సాయికృష్ణ, దేవునూరి అఖిల్, కాళ్ల శివ, కాసం హరీశ్ పాల్గొన్నారు. మహదేవపూర్‌లోని టస్సార్ సమీపంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న గర్భగౌరీ ఆలయంలో ఏర్పాటు చేసిన మండపంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు చంద్రశేఖర శర్మ, ఉత్సవ కమిటీ సభ్యులు మోటం వెంకటేశ్వర్లు, మెరుగు లక్ష్మణ్, నరసింహస్వామి పాల్గొన్నారు. భూపాలపల్లిలోని రెడ్డి కాలనీలో 30వ వార్డు కౌన్సిలర్ వాడకమలా లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో, యాదవ కాలనీలో ఆరో వార్డు కౌన్సిలర్ ఎడ్ల మౌనిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. రెడ్డి కాలనీలో భక్తులు సామూహిక కుంకుమ పూజ నిర్వహించగా, యాదవ కాలనీలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు మాడ హరీశ్‌రెడ్డి, సింగనవేలు చిరంజీవి యాదవ్, అర్చకులు కుదురుపాక కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

గణపురం : 108రకాల నైవేద్యాలతో పూజలు చేస్తున్న భక్తులు

విద్యార్థినీలను అభినందిస్తున్న అసోసియేషన్ చైర్మన్

రెజ్లింగ్‌లో ఆశ్రమ విద్యార్థినుల ప్రతిభ

ములుగురూరల్, అక్టోబర్ 6 : మండలంలోని జగ్గన్నపేట ఆశ్రమ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పతకాలను సాధించారు. ఈ మేరకు వారిని ఆదివారం ఆమేజ్‌డ్ అసోసియేషన్ చైర్మన్ నూనేటి శ్యామ్‌సుందర్, కోచ్ సతీశ్, జాయింట్ సెక్రటరీ నాగభూషణం, వంక రాంచందర్ అభినందించారు. రాష్ట్ర స్థాయి అండర్-17 విభాగంలో జే ప్రవళిక స్వీల్ మెడల్, ఎం సింధూజ బ్రాంజ్ మెడల్, అండర్-14 విభాగంలో లక్ష్మి భవాని బ్రాంజ్ మెడల్ సాధించినట్లు తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిట్యాల, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్‌లో 2009-10 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ మహ్మద్ రాజమహ్మద్ పాల్గొని మాట్లాడారు. పట్టుదలతో చదివి ప్రతి ఒక్కరూ మంచి జీవితం అనుభవించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో మిత్ర బృందం గుండా దినేశ్, కోడెల మహేశ్, మాస్ రమేశ్, టేకు సతీశ్, కత్తెర శాల మౌనిక, నాగుల అనూష, పుమ్మగాని దివ్య, కొక్కుల మమత, నూనె శ్రావణ్‌కుమార్, నల్ల అజయ్ కుమార్, పూర్వ ఉపాధ్యాయులు ప్రమోద్ రెడ్డి, మహ్మద్ సోఫీ, రజిత తదితరులు పాల్గొన్నారు.

200 లీటర్ల గుడుంబా పట్టివేత

ఇద్దరిపై కేసు నమోదు

వాజేడు, అక్టోబర్ 6 : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం తాళ్లగూడెం గ్రామం నుంచి ఏటూరునాగారం మండలం శంకర్రాజుపల్లి గ్రామానికి అక్రమంగా గుడుంబా ప్యాకెట్లు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసినట్లు వాజేడు ఎస్సై రుద్రరాపు హరీశ్ తెలిపారు. మండలంలోని మండపాక వద్ద జాతీయ రహదారిపై ఆదివారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఏటూరునాగారం వైపు నంబర్ ప్లేట్‌లేని బైక్‌పై వెళ్లేవారు పోలీసులను చూసి పరిపోయేందుకు ప్రయత్నించగా వారిని వెంబడించి పట్టుకున్నామన్నారు. పట్టుకున్న వారి వద్ద రూ.80వేల విలువ గల 200 లీటర్ల గుడుంబా ప్యాకెట్ల సంచితో పాటు బైక్‌ను స్వాధీనం చేసుకొని శంకర్రాజు పల్లి గ్రామనికి చెందిన అత్కూరి రవి, అత్కూరి నాదుపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

డీఎస్సీకి ఎంపికైన అక్కాచెల్లెళ్లు

తల్లిదండ్రులతో అక్కాచెల్లెళ్లు

గోవిందరావుపేట, అక్టోబర్ 6 : నిరుపేద కుటుంబంలో జన్మించిన అక్కాచెల్లెళ్లు ఇద్దరు ఇటీవల ప్రకటించిన డీఎస్సీకి ఎంపికయ్యారు. చెల్లికి ర్యాంకు రాగా, అక్క 1:1లిస్టులో చోటు దక్కించుకుంది. వివరాల్లోకి వెళితే... గోవిందరావుపేట గ్రామానికి చెందిన మహ్మద్‌ఖాజా మైజుద్దీన్-కుర్షిదాబేగం దంపతులకు ఇద్దరు కుమార్తెలు అయేషా, అప్సానా ఉన్నారు. అందులో చిన్న కుమార్తె అప్సానా ఇటీవల ప్రకటించిన డీఎస్సీలో మెరిట్ పొంది మరో వారం రోజుల్లో ఉద్యోగంలో జాయిన్ కానుంది. అక్క అయేషా కూడా 1:1 లిస్టులో చోటు దక్కించుకుంది. ఆమెకు కూడా ఉద్యోగం వచ్చే అవకాశాలున్నాయి. దీంతో వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. వారిని గ్రామస్తులు అభినందించారు.

క్రీడలతో మానసికోల్లాసం

విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న మాదిరాజ్ రవికుమార్

కృష్ణకాలనీ, అక్టోబర్ 6 : క్రీడలు మానసికల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని ఎమ్మెస్సార్ యువసేన వ్యవస్థాపకుడు మాదిరాజ్ రవికుమార్ అన్నారు. రెండు రోజులుగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడామైదానంలో ఎంఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈ క్రీడల ముంగింపు కార్యక్రమానికి ఎమ్మెస్సార్ యువసేన వ్యవస్థాపకుడు మాదిరాజ్ రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెస్సార్ యువసేన అధ్యక్షుడు మాదిరాజ్ సాయి రతన్, రొంటాల లింగారెడ్డి, కుతాడి సతీశ్, మడూరి అఖిల్, సుంకల భువన్‌రావు, నాగవెల్లి విక్రమ్, కందాల పరిపూర్ణ చారి, బుర్ర మహేశ్, బుర్ర అశోక్, మాలోతు నరసింహ, సామల అనిల్, బుర్ర కార్తీక్, రసమల్ల శ్రీకాంత్, వనపర్తి ప్రణీత్, మనోహర్ రెడ్డి, చిర్ర రాజేశ్, భరత్‌తో పాటు 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

గీత కార్మికులు కాటమయ్య రక్షణ కవచం ధరించాలి

సేఫ్టీ కిట్లపై కార్మికులకు శిక్షణ ఇస్తున్న అధికారులు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 6 : కాటమయ్య రక్షణ కిట్లలో కల్లుగీత కార్మికులకు ప్రాణహాని ఉండదని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి శైలజ అన్నారు. ఆదివారం భూపాలపల్లి మండలం ఎస్ఎం కొత్తపల్లి సోలిపేట తాటి వనంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో గీత కార్మికులకు రెండో విడుత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, సేఫ్టీ కిట్స్ అందజేశారు. ముఖ్యఅతిథిగా శైలజ హాజరై మాట్లాడుతూ కాటమయ్య రక్షక కవచాలను గీత కార్మికులు సరైన పద్ధతిలో ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై రబ్బాని, ఎస్ఎం కొత్తపల్లి సొసైటీ అధ్యక్షుడు ఆరెల్లి రఘుపతి గౌడ్, ఉపాధ్యక్షుడు నరేశ్ గౌడ్, జిల్లా గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు ఏరుకొండ సంపత్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు బత్తిని శివ శంకర్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కొండపాక సాంబయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రామచందర్ గౌడ్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి

బోల్తా పడి ఉన్న ట్రాక్టర్

హుస్సేన్(ఫైల్)

ములుగురూరల్, అక్టోబర్ 6 : ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని అన్నంపల్లి చిర్రకుంట కట్ట వద్ద ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్‌రావు కథనం ప్రకారం.. దేవగిరి పట్నం గ్రామానికి చెందిన తేజావత్ హుస్సేన్ (28) అదే గ్రామానికి చెందిన సానికొమ్ము సంజీవరెడ్డి పొలంలో వ్యవసాయ పని నిమిత్తం ఆదివారం ట్రాక్టర్‌పై వాంకుడోత్ దశరథ్‌తో కలిసి కూలి పనికి వెళ్లాడు.. ట్రాక్టర్‌పై ఎరువు బస్తాలు వేసుకొని అన్నంపల్లి శివారులోని చిర్రకుంట కట్టపై నుంచి పొలాల వద్దకు చేరుకున్నారు. చెరువు కట్టపై ట్రాక్టర్‌ను రివర్స్ చేస్తున్న క్రమంలో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో ట్రాక్టర్ టాప్‌కు ఇంజిన్‌కు మధ్యలో హుస్సేన్ ఇరుక్కుపోయి మృతిచెందాడు. కాగా, హుస్సేన్‌తో వెళ్లిన దరశథ్ ట్రాక్టర్ దిగడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. మృతుడి తల్లి తేజావత్ ద్వాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థిక సాయం

మంగపేట, అక్టోబర్ 6 : మండలంలోని పాలాయిగూడెంకు చెందిన నిరుపేద ఆదివాసీ కుటుంబానికి చెందిన చింత రేష్మా శరణ్య నీట్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఆమె ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్ని విషయం తెలుసుకున్న ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ బాధ్యులు ఆదివారం రూ.10వేల ఆర్థిక సాయమందజేశారు. కార్యక్రమంలో శ్రేయుధ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు గొప్ప సమ్మారావు, కొండ చెంచయ్య, మోడెం హన్మంతరావు, మద్దెల అంజయ్య, తోలెం కృష్ణయ్య, పురుషోత్తం, వాసం సారంగపాణి, పీ ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న సొసైటీ బృందం

పీఆర్ఆర్ యూనిటీ చారిటీ ట్రస్టు ప్రారంభం

ట్రస్టు ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటు

గ్రంథాలయంలో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సూర్య, ఎంఈవో

ఏటూరునాగారం, అక్టోబర్ 6 : స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ సర్పంచ్ మడుగూరి పోతరాజు, రాజేశ్వరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు మడుగూరి రాజేశ్వర్‌రావు, సుధాకర్‌రావు, నాగేశ్వర్‌రావు పీఆర్ఆర్ యూనిటీ, చారిటీ ట్రస్టును ఆదివారం మండల కేంద్రంలో ప్రారంభించారు. అలాగే, చారిటీ ఆధ్వర్యంలో ఇంట్లోనే గ్రంథాలయాన్ని కూడా ఏర్పాటు చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంతోపాటు గ్రామాభివృద్ధికి అనేక రకాలుగా తోడ్పడిన తమ తండ్రి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ సంస్థను మరింత బలోపేతం చేసి, పేద ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. యువత కోసం దిన పత్రికలు, పోటీ పరీక్షల పుస్తకాలు, మహనీయుల చరిత్ర పుస్తకాలతో గ్రంథాలయం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చారిటీ ప్రారంభించిన అనంతరం గ్రంథాలయంలోని వివిధ పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రి సీతక్క తనయుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి సూర్య, ఎంఈవో కొయ్యడ మల్లయ్య, మాజీ సర్పంచ్ కాకులమర్రి చక్రధర్‌రావు, రిటైర్డు హెచ్ఎం చల్ల గురుగుల చలపతి, మాజీ జడ్పీటీసీ వలియాబీ, డాక్టర్ వర ప్రసాద్‌రావు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, ముక్కెర లాలయ్య, ఖలీల్, వీసం నర్సయ్య, లక్కీ, గద్దల నవీన్, ఆర్యవైశ్య సంఘం నాయకులు బొలసాని గౌరీశంకర్, బచ్చు సత్యనారాయణ, బచ్చు సతీశ్, వెలగందుల మాధవ్ పాల్గొన్నారు. అనంతరం చారిటీ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవ మండపం వద్ద అన్నదానం చేశారు.

ఇసుకలారీలు ఆగకుండా చర్యలు

నమస్తే తెలంగాణ కథనానికి స్పందన

వాజేడు, అక్టోబర్ 6 : మండలంలోని మండపాక 163 జాతీయ రహదారిపై యాథేచ్ఛగా ఇసుక లారీల నిలిపివేతతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయంపై ఆదివారం నమస్తే తెలంగాణ దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన వాజేడు ఎస్సై రుద్రరాపు హరీశ్ మండపాక గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి కానిస్టేబుల్, హోంగార్డుల పహారా పెట్టి, అక్కడ ఇసుక లారీలు నిలుపకుండా చర్యలు తీసుకున్నారు. దీంతో అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు లేకుండా ప్రయాణించారు. సమస్యను పరిష్కరించి నమస్తే తెలంగాణకు కృతజ్ఞతలు తెలిపారు.

దసరా ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

వెంకటాపూర్, అక్టోబర్ 6 : దసరా ఉత్సవాలను మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ములుగు సీఐ శంకర్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామస్తులతో ఆయన మాట్లడుతూ దసరా, నవరాత్రి, బతుకమ్మ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. అల్లర్లు సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై జక్కుల సతీశ్, ట్రైనీ ఎస్సై మహేశ్, పోలీసులు పాల్గొన్నారు.

పోలీస్ డ్యూటీ మీట్‌కు ఎంపికైన అధికారులు

ములుగురూరల్, అక్టోబర్ 6 : రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌కు ములుగు జిల్లాకు చెందిన ముగ్గురు అధికారులు ఎంపికైనట్లు ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ తెలిపారు. పరిశోధన శాస్త్రీయ దర్యాప్తు విభాగంలో తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, ఏఎస్సై జాకీర్‌హుస్సేన్, విధ్వంస వ్యతిరేక తనిఖీ విభాగంలో కానిస్టేబుల్ రాజేశ్, కంప్యూటర్ అవగాహన విభాగంలో కానిస్టేబుల్ అనిల్, ఆఫీస్ ఆటోమేషన్ విభాగంలో కానిస్టేబుల్ భరత్, డాగ్‌స్క్వాడ్, మందుపాతర్ల తనిఖీ విభాగంలో కానిస్టేబుల్ అశోక్, ట్రాకర్ విభాగంలో కానిస్టేబుల్ నరేశ్ ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 14 నుండి 18 వరకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలకు జిల్లా తరపున వీరు పాల్గొంటారని ఎస్పీ వెల్లడించారు.

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం

మహదేవపూర్, అక్టోబర్ 6 : ఆర్టీసీ బస్సును గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిన సంఘటన మండల పరిధిలో కుదురుపల్లి మలుపు వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సును కుదురుపల్లి ప్రధాన రహదారి వద్ద ఒక గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో బస్సు వెనుక భాగం స్వల్పంగా ధ్వంసమైంది. చాకచక్యంగా వ్యవహరించిన ఆర్టీసీ డ్రైవర్ బస్సును సురక్షితంగా పక్కకు నిలిపాడు. ఈ ఘటనలో ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారు. ప్రమాదం నేపథ్యంలో బస్సు అక్కడే నిలుపడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

చిట్యాల, అక్టోబర్ 6 : మండలంలోని గిద్దముత్తారం గ్రామానికి చెందిన కట్ల సారయ్య తన కిరాణం షాపులో పనిచేస్తూ ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు సెల్‌ఫోన్‌ను చోరీ చేశారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ సిస్టం ద్వారా పోలీసులు శోధించి ఆదివారం బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగించారు. సెల్‌ఫోన్‌ను దొరకడం